# గురుదక్షిణ

-గంటి భానుమతి

"తెల్లబట్టలు, నల్ల ఫ్రేమున్న కళ్ళజోడు.. అతనే... అలాగే అనిపిస్తున్నారు. తాత.. మన తాత... అన్నా! నీక్కూడా తాతలాగే అనిపిస్తున్నారా?" వేదిక మీద కూచున్న వాళ్ళల్లో మధ్యన కూర్చున్న మనిషిని చూపిస్తూ అంది చిత్ర.

"ష్! మాట్లాడకు. మనం ఈ సభకి వచ్చింది ఆయన ఎవరో తెలుసుకోడానికే కదా... మధ్యలో నువ్వేంటీ నస! ఉపన్యాసాన్ని విను ముందు..." అని అన్నాడు వెంకట్.

"తిక్కన, వేమన, గురజాడ, శ్రీశ్రీల కలయకల రూపం రాజారావు గారు. ప్రజల మధ్య ఉండి, ప్రజలతో గడిపి, ప్రజలను చదివి, చదివింది రాసిన రచయిత రాజారావుగారు అరవయ్యేళ్ళ స్వరాజ్యం తర్వాత గ్రామాల పరిస్థితి, నోరున్న వాడి మౌనం, బుద్ధున్న వాడి పిరికితనం, ఇంకా అనేక బలహీనతలున్న సామాన్యుల గురించి, పీడితులు, తాడితులు, దగాపడ్డ తమ్ముళ్ళు, చేదు జీవితాల రైతులు, యింకా ఎంతోమంది వ్యదార్థ జీవుల యదార్థ దృశ్యాలని చూపించే అక్షర గవాక్షాలు ఈయన నవలలు. ముప్పయి ఏళ్ళ అమెరికా జీవనానికి స్వస్థిచెప్పి, శేష జీవితానికి జవం జీవం జోడించడానికి ఎన్నో పల్లెటూళ్ళల్లో ఉంటూ రచనలు చేసారు..."

ఉపన్యాసం సాగిపోతున్నా, కళ్ళు వేదికనే చూస్తున్నా, మనసు మాత్రం రాజారావుగారి పోలికల్ని పట్టుకుని ఓ పన్నెండేళ్ళు వెనక్కి వెళ్ళింది "రచనలు చేయడం కోసం మా ఊరు వచ్చారా" అని యిద్దరికీ అనిపించింది.

❍ ❍ ❍

రైలు పెట్టెలాంటి ఆ మూడు గదుల వాటికి వచ్చిన పెరట్లో, మల్లెపందిరి పక్కన, వాలు కుర్చీలో రెండు చేతులు వెనకాల పట్టుకుని ఉన్నారు. సోమరి గాలితో, నిశ్శబ్దంగా ఉన్న ఊరు సాయంత్రపు కడుపులోకి ఒదిగిపోతోంది.

'వీళ్ళింకా రాలేదే' అనుకుంటూ పక్కవాటా పెరడు వైపు చూసారు కటకటాల తలుపు చప్పుడు, ఉరుకులు, పరుగులు. పెరడుని వేరు చేస్తున్న బంతి, చామంతి మొక్కల మీద నుంచి గెంతుతూ రాజారావు ఎదురుగా నవ్వుతూ నుంచున్నారు యిద్దరును.

"రాసుకోవడం అయిపోయిందా! పెండింగ్ ఏం లేదు కదా!" అంటూ ఉత్సాహంగా లేచి, వరండాలోకి వెళ్ళడానికున్న మెట్ల మీద కూచున్నారు. పిల్లలిద్దరూ ఆయనకి చేరోవైపూ కూచున్నారు.

"తాతా! ఇవ్వాళ ఏమయిందంటే..." వెంకట్ అన్నాడు.

"నేను చెప్తాను- ఇవాళ మా క్లాసులో..." గొంతు పెద్దది చేసి అంది చిత్ర.

"ఎప్పుడూ నువ్వేనా... ఇవాళ నేను ముందు చెప్తా... ఇవాళ..."

"ఆగునాన్నా! అది చిన్ని పిల్ల. నీకు చెల్లెలు. ముందు చిత్రని చెప్పనీ..." అంటూ చిత్రవైపు చూసారు... "ఊc... చెప్పుతల్లీ... నీదయ్యాకే అన్న చెప్తాడులే."

"ఇవాళ నాలుగో పీరీడ్‌లో సునందా టీచర్ లెక్కల పరీక్ష పెట్టారు. నువ్వు నాకన్నీ చెప్పావు కదా, నాకు పరీక్ష ఈజీగా ఉంది. తొందరగా చేసి బాత్రూం కెళ్తుంటే చూసాను. సి.కావ్య బుక్కుతీసి లెక్కలన్నీ కాపీ చేస్తోంది. టీచరు చూసి పరీక్ష పేపరు తీసుకుని కావ్యని యింటికి పంపించారు. మరేమో కావ్య వాళ్ళ నాన్నని తీసుకొచ్చింది. వాళ్ళ నాన్న యిన్ని రూపాయలు టీచరు కిచ్చారు. అప్పుడు టీచరు కావ్యని బుక్కు చూసి పరీక్ష రాయమన్నారు..."

వెంకట్ ఆశ్చర్యంగా రాజారావుని చూసాడు.

"కాపీ చేయడం తప్పుకదా తాతా! చెప్పు. వాళ్ళ నాన్న ఏమీ ఎందుకనలేదు? తప్పు అవునా కాదా! చెప్పు తాతా!"

"కాపీ చెయ్యడం తప్పే. క్షమించరాని తప్పు. చిన్న పిల్లలు తప్పు చేస్తే పెద్దవాళ్ళు సరిదిద్దాలి. ఇవాళ కావ్య తప్పుచేస్తే వాళ్ళ నాన్న ఏమీ అనలేదు. పైగా డబ్బుతో ఆమె పక్కన నుంచున్నాడు... కానీ... రేపు కావ్య పెద్దయ్యాక ఏదైనా తప్పు చేస్తే... అప్పుడు... వాళ్ళ నాన్న పక్కన లేకపోతే... చాలినంత డబ్బు దగ్గర లేకపోతే... అప్పుడు కావ్య ఏం చేస్తుంది? డబ్బున్న వాళ్ళు, డబ్బుతో అన్నీ కొనగలం అని అనుకుంటారు. కానీ, కాదు అని కావ్య పెద్దదయ్యేవరకు తెలీదు. అసలు

పిల్లలు ఎలా ఉండాలో కఠోపనిషత్తులో నచికేతుడి కథతో మనకు తెలుస్తుంది. ఇవ్వాళ మీకు నచికేతుడి కథ చెప్తాను...” ఆ తర్వాత వెళ్ళిపోయారు పిల్లలిద్దరు.

○ ○ ○

“ఇవాళ మా అమ్మ ఏడ్చింది. నాన్న అమ్మని కొట్టి తిట్టారు. నేను భయంతో అమ్మ వెనక్కాలే కొంగు వెనక్కాల నుంచున్నాను కదా అన్నా!” అంది చిత్ర ఏడుపు మొహంతో.

“అవును. నానమ్మ కూడా బాగా తిట్టింది. నాన్న బయటికెళ్ళిపోయాడు.”

“నానమ్మ ఎందుకు తిట్టాలి తాత!” కోపంగా అంది చిత్ర.

వాళ్ళకి సమాధానం యివ్వడానికి రాజారావు చాలాసేపు ఆలోచించరు. నిజమే నానమ్మ అమ్మని ఎందుకు తిట్టాలి? ఓ స్త్రీ మరో స్త్రీని తిట్టచ్చా! ఆ హక్కుందా!

“నిజమే నానమ్మ అమ్మని తిట్టకూడదు. కానీ, మీ నానమ్మ చదుకోలేదు కదా. అందుకని తెలీదు. ఒకే యింట్లో ఉంటున్న వాళ్ళు ఒకళ్ళని ఒకళ్ళు తట్టుకో కూడదు. ఇది మీరు గుర్తుపెట్టుకోండి... తప్పులు వెతకడం, తిట్టడం, కొట్టడం ఇవి అనాగరీకుల లక్షణం. మీరు ఇవన్నీ చెయ్యకండి.”

“మేం ఎప్పుడు ఎవర్ని తిట్టం... ఒట్టు” అన్న వాళ్ళ అరచేతుల్ని ముద్దుపెట్టుకున్నారు. ఆ తర్వాత శ్రవణ కుమారుడు, ప్రహ్లాద కథలు విన్నాకా వెళ్ళిపోయారు.

○ ○ ○

రెండు రోజులు పిల్లలిద్దరూ రాలేదు. రాజారావు గారు విలవిలలాడిపోయారు. పక్క యింట్లోకి వెళ్ళి అడిగేంత పరిచయం లేదు. మూడో రోజున ఇద్దరూ జంతికలు తెచ్చి, రాజారావుకి కొన్ని ముక్కలు యిచ్చారు.

“మా తాతయ్యా వచ్చాడు. అమ్మ బాగా ఏడ్చింది. అమ్మకి ఏదో చెప్పాడు. నాన్న వచ్చాడు. నాన్నకి ఏదో చెప్పాడు. నాన్న అమ్మని తిట్టలేదు. మంచిగా అయిపోయాడు. తాతయ్య నాన్నసైడు, అమ్మసైడు ఎలా మాట్లాడాడు? తాతయ్య అమ్మ సైడే తీసుకుని నాన్నని తిట్టాలి కదా!”

రాజారావుకి బాధ వేసింది. కూతురి కాపరం దిద్దడానికి ఆయన చేసిన ప్రయత్నం పిల్లలకి అర్థం కాదు. పెళ్ళి చేసినా వదలని బాధ్యత ఆ తండ్రిది.

“తాతయ్య నాన్న సైడు తీసుకోకూడదు. అమ్మ

## శ్రద్ధాంజలి

ఈరోజు స్నానం చేస్తూనే
యాదృచ్ఛికంగా చూశాను
ఒళ్ళు ఒక్కసారిగా / గగుర్పాటు చెందింది
అయ్యో నా రామచిలకా
నీకెంత అన్యాయం జరిగిందే
నా పదారణాల కేడీయమ్ ముక్కా
ఎంత దారుణం జరిగిందే
ఏ వూరెళ్లాలన్నా / ఏ సభకి పోవాలన్నా
పెళ్లికీ పేరంటానికీ / పదిమందిలోకి
ఎప్పుడు పోవాలన్నా / నీవేగదే
నా ఆశాజ్యోతివి / నా కంటి మెరుపువి
నీవేకదా తల్లీ / నా పండగల దివ్వెవి
ఎంత కష్టం వచ్చిందమ్మా నీకు
ఎంతటి విశ్వాస ఘాతకుడమ్మా
ఈ నరమానవుడు
యూజ్ అండ్ త్రో పాలసీలో
బలయిపోయేవా తల్లీ
ఎంతటి పుణ్యశాలివమ్మా నీవు
ఎంతటి భాగ్యదాయినివమ్మా
ఇంతటి ఖర్మమా తల్లీ నీకు
చూడలేకున్నానమ్మా
అయ్యో ఇంతటి దౌర్భాగ్యమా నీకు
ఆ విధి ఎంతటి నిర్దయుడమ్మా
ఏ పండక్కి నా ఒంటిపై
తొలిసారిగా / సవారీ చేశావో కాని
ఎప్పుడు నిన్ను దాల్చినా
అందరి కళ్లూ / నా మీదనే కదా
ఎంతటి బలమిచ్చేవు / అందానికి మెరుగులా
బంగారానికి తావిలా
నా ఒంటిపై నప్పిన అందమా
ఏ మందు నేమందు నా భాగ్యమా
అయినా నేనేం చేతును
ఎప్పుడు నీవు చిరుగుపట్టేవో
ఎప్పుడు మూలన పడ్డావో
ఎప్పుడు మా ఆవిడ నిన్ను
తుండు చేసిందో / నా బొండుమల్లీ నా తల్లీ
చిరిగి చిరిగి చివికి చివికి
ముక్కలై మిగిలిన / పీలికల ముక్కా
అయ్యో నా చొక్కా / నా రంగుల బుష్ షర్టూ
ఇదే నీకు నా శ్రద్ధాంజలి

–బద్ది నాగేశ్వరరావు

## పొలికేక

సునామీ! / పుడమి తల్లికి పురిటి నొప్పులు
సాగరుడి సిజేరియన్ / లక్షలలో మృత శిశువులు!
గ్లోబల్వార్మింగ్!
భూమికి హై ఫీవర్ / ఓజోన్ కుంపటైతే
క్లోరోఫ్లోరో కార్బన్‌లు కాష్టపు కట్టెలైనట్లు!
నరకంలో ట్రాఫిక్ జామ్!
సిటీ రోడ్డులు ఫోర్వే ఫ్రీజై / వాహనాలు ఓవర్టైమ్‌లో
ఔట్పుట్ ఆక్సిడెంట్లు సప్లై చేస్తే!
కుండకొంటే కుళాయి రాలేదు
వచ్చిన నీరు బజారుపాలు / కుండ సరిపోలేదు
టెండర్లేసారు, కుండకు మట్టిలేదు!
మద్యం నోరు మూయించు'నోళ్ళే'
మందు 'నిషా'తో మాట్లాడుతున్నారు!
అపుడు సరిపోక 'క్వార్టర్' కొడితే
ఇపుడు 'ఫుల్లు' కొడుతున్నారు!
హవ్వ, మొన్న కోతులేసిన వారధి
నేటి కోతులు కాదంటున్నవి!
రాముడెవ్వడో తెలువదు
అయోధ్య మాదంటున్నవి!
ప్రతిపక్షంలో ఉన్నంత కాలం
విధానాలను తిట్టిపోసేవాడు
మరి వీడి అధికారము గూల
వాటినే తిరగదోడి సంధిస్తున్నాడు!
తనైతే వేరే రాష్ట్రమంటాడు!
సౌలభ్యం కోసం/కొడుకు వేరు ఉంటానంటే మటుకు
అమ్మో! ఉమ్మడి కాపురమంటాడు!
అట'కెక్కిన' ఆడవారి బిల్లు! / ఆకలితో మగవారు
గుటకేస్తేనే గాని / చిటికెయ్యదేమో!
విధానాల విస్కీబాటిల్లో/నిదానాల నిషా మత్తులో
ప్రధానాలకై అరచి గీపెట్టిన
ఆ గొంతేదీ 'మైదానం'లో!
బాల్యం నవ్విపోయాక / యవ్వనం దాటిపోతోంది!
వృద్ధాప్యం ఎదురు చూస్తుంది
మరణమనే ధృతరాష్ట్రపు కౌగిలికై!
నగరంలో భూమి కొరత!
అంగుళం లక్షలు పలుకుతోంది
సమాధికి మరి పునాది ఖర్చు
బారసాల నుంచే మొదలు!

**-టి. ఆర్. వెంకటేశ్వరరావు**

సైడు కూడా తీసుకోకూడదు. మీ తాతయ్య, మీ అమ్మకి నాన్నకి సాయం చేయడానికి వచ్చాడు. ఇంట్లో ఎవరైనా యిద్దరు పోట్లాడుకుంటూంటే సైడు తీసుకోకుండా కలపడానికి ప్రయత్నించాలి. మీ తాత కొబ్బరి చెట్టు లాగా చేసాడు... గాలి ఎటువైపుంటే, కొబ్బరిచెట్టు తల మాత్రం కదిలిస్తుంది. మీ తాతయ్య చెవులు, బుర్ర మాత్రం వంచి ప్రాబ్లెం సాల్వ్ చేసాడు. తను మాత్రం కదల్లేదు కొబ్బరి చెట్టులాగా..."

ఇద్దరూ ఫక్కున నవ్వారు...

"దేవుడు అన్నీ మనకి చెప్పడు. చుట్టూ ఉన్న చెట్లని, వాగుల్ని పువ్వుల్ని చూసి నేర్చుకోమంటాడు..."

"మరి మా నాన్న ఏ చెట్టు? మే మిద్దరం ఏ చెట్లు? మా అమ్మ ఏ చెట్టు?"

"మీ నాన్న వేపచెట్టు... అమ్మ మల్లితీగ... అన్న మామిడి చెట్టు..."

"నాన్న వేపచెట్టా... చేదు కదా తాతా! ఎలాగూ..." గునిసింది చిత్ర.

"చేదయితేనేం. ఆ నీడలోనేగా మీరుంటున్నది. వేప గాలి, పువ్వు, కాయ అన్నీ మంచివే కదా... ఎందులోనైనా మంచినే చూడాలి. మీ నాన్నలో కూడ మంచినే చూడండి" అప్రసన్నంగా పెట్టారు మొహాలు.

"అమ్మ మల్లెచెట్టా! అన్న మామిడిచెట్టా!" అంది.

"అమ్మలందరూ నాజూగ్గా ఉండి, మానసిక ఆసరా కోసం చూసే తీగలు. మీరంతా ఆమెకు పందిరి వేయాలి. ఆమె పడిపోకుండా గట్టిగా పట్టుకోవాలి. అన్న, మీకు అన్ని కాలాల్లో ఉపయోగపడే పచ్చళ్ళల్లాగా, మీరు తినే అన్నానికి తనవంతు సాయం చేసేవాడు. జీవితాంతం సాయపడాలి మామిడిచెట్టులాగా..."

"నేను తాతా!" ముద్దుగా అడిగింది చిత్ర.

"మా బంగారు తల్లి ముద్దబంతి పువ్వు. ఠీవిగా, బంగారంలా మెరిసిపోతూ, ముద్దుగా ఎక్కడున్నా అస్తిత్వం నిలుపుకుంటూ ఉండాలి..."

"నువ్వు ఏ చెట్టు తాతా!"

"చీకటి పడిపోతోంది కదా... ఈసారి చెప్తాను నేను ఏ చెట్టో"

○ ○ ○

వరసగా నాలుగు రోజులు తెరిపివ్వకుండా వర్షాలు పడ్డాయి. రాజారావు కూచోలేదు. పిల్లలు కూడా రాలేదు. వర్షం తగ్గాకా వెంకట్, చిత్ర వచ్చారు. వరండా మెట్ల మీద కూచున్నారు ముగ్గురు.

"మా బడి అంతా అసయ్యంగా అయిపోయింది.

వర్షాలకి గుడిసెలన్నీ కూలిపోయాయని, మా బళ్ళోకి చాలామంది వచ్చారు. బట్టలు, మూటలు గిన్నెలు, గొడవ... ఏం బాగాలేదు. నేను స్కూలుకెళ్ళను. నీ దగ్గరే చదువుకుంటాను... సరేనా తాతా!" గడ్డం పట్టుకుంది చిత్ర. ఎంతో డెలికేట్ విషయం! ఎలా చెప్పాలి? ఏం చెప్పాలి? ఆలోచించారు.

"బంగారం ఎక్కడి నుంచి వస్తుంది?" అని అడిగారు చాలా సేపటికి.

"కంసాలి." ఒక్కసారే అన్నారు యిద్దరూ. ఫక్కున నవ్వారు పిల్లల అమాయకత్వానికి.

"కంసాలి దగ్గర బంగారం కాచే చెట్లుండవు. బంగారం భూమిలోంచి వస్తుంది. ఎన్నో లారీల మట్టి తీస్తే ఇంత ప్పిస్సరు బంగారం వస్తుంది. పిసరు బంగారం చూడాలి కానీ, అసహ్యంగా ఉన్న మట్టిదిబ్బల్ని చూడరు కదా! మీరు కూడా అంతే. బంగారం లాంటి చదువు భవిష్యత్తు కావాలంటే, అసహ్యంగా ఉన్న వాటిని చూడకూడదు. జూలియస్ సీజర్‌కి ఓ వైపున చెవుడుంది. ఫిట్స్ వచ్చే రోగం ఉంది. నీళ్ళంటే భయం ఉంది. అయితేనేం ఓ గొప్ప రోమ్ సామ్రాజ్యాన్ని స్థాపించి ఏలలేదా! మనలోని లోపాలు, చుట్టూ ఉన్న మనుషుల లోపాలు పట్టించుకోకుండా ముందు కెళ్ళిపోవాలి." అందులో వాళ్ళకెంత అర్థం అయిందో ఆయన ఆలోచించలేదు. జూలియస్ సీజర్ కథ చెప్పాకా వెళ్ళిపోయారు.

○ ○ ○

సాయంత్రం అయినా వేడిగాలి వీస్తోంది. మల్లెపొద దగ్గర కుర్చీ వేసుకుని కూచున్నారు. చిత్ర వెంకట్ కోసం చూస్తున్నారు ఆయన.

మెల్లిగా వచ్చి రాజారావు పక్కన నుంచుంది చిత్ర. మొహంలో హుషారు లేదు. నవ్వు లేదు. ఆల్చిప్పలా విచ్చుకుని ఉన్న కళ్ళనిండా నీళ్ళు.

"ఏం అలా ఉన్నావ్? ఏమ్మా ఏం జరిగింది?" అంటూ తలమీద చేయి వేసారు. గబగబా ముత్యాలు రాలాయి బుగ్గల మీద.

"నాన్న మమ్మల్ని వదిలేసి వెళ్ళిపోతానంటున్నాడు. అమ్మ ఏడుస్తోంది. నానమ్మ బాగా తిడ్తోంది. నిజంగా మా నాన్న వెళ్ళిపోతాడా! వెళ్ళిపోతే ఎలా తాతా! మా కన్నం ఎవరు పెడ్తారు! మా బట్టలు, మా బడి ఎలా!" ఆమె కళ్ళల్లో భయం, ఆందోళన, కన్‌ఫ్యూజన్. రాజారావు గుండెని ఎవరో పిండేసారు. అప్రయత్నంగా ఓదార్చడాని కోసం ఆమె జుట్టు సవరించి, చెవుల

## మాట చివురు

ఒక్కొక్క దేహం
ముడుచుకు పోతున్న నేపథ్యంలో
మనిషితనపు బాటలో
మాటనై ప్రవహించాలనుంది
ఈ మౌనం ఇంకెంత కాలం!?
ఏ మూలనో దాచిన విషాదాన్ని
దుఃఖ మేఘమై వర్షించి
కొన్ని ఓదార్పుల నేరుకోవాలి
ఏ పసివదనాన్నో జ్ఞప్తికి తెచ్చుకుని
అధరాలపై ఆవిష్కరించుకోవాలి
లోలోపల సాగరం లాంటి సహనం లోంచి
ఉవ్వెత్తున లేచే అలలాంటి ధైర్యాన్ని వెలికితీయాలి
చెట్టునీ, పుట్టనీ
తల్లి మట్టినీ
కనిపించే సహజ సందర్భాలన్నిటినీ
నాలో కలుపుకోవాలి
ఇక మాటను సానబెట్టాలి
ఎన్ని నవ్వుల మధ్య నిలబడినా
చల్లారని ఆర్తి,
ఎన్ని వెలుగు రేఖల్ని స్వీకరించినా
తెల్లారని దారిలా
నిట్టూర్పే కొనసాగింపును
మాటతో ఛిద్రం చేయాలి
మాటగా చెప్పలేని ఒక నిస్తేజం వెనుక
మొలిచిన ప్రశ్నార్థక చూపుల్ని
వాస్తవాలతో అదృశ్యం చేయాలి...
ఎవరిని ఎవరు వెతుక్కుంటున్నారో
ఎవరిలా ఎవరు బ్రతుకుతున్నారో
ఏదో ఒకటి మాట్లాడాలి
విషయాన్ని తెలియజెప్పే వారిని
పిలిచి మరీ మాట్లాడాలి
తూలనాడే యిరుకు మనసులు
చేసే గాయానికి
మౌన లేపనం రాసుకోవడం కాదు
గేయమయ్యే సరికొత్త మాటను
సృజించడం ఇప్పుడలవాటు చేసుకోవాలి.

–పాయల మురళీకృష్ణ

కథా నిలయం
శ్రీకాకుళం

వెనక్కి దూర్చారు పొడుగు వెంట్రుకలని. చిత్ర రెండు అరచేతులతో రెండు కళ్ళని, నీళ్ళని తుడుచుకుంది. రాజారావు తన దస్తీ తీసి, ఆ చేతుల్ని తుడిచి ముద్దు పెట్టుకుని, ఆమెను ఎత్తి తన ఒళ్ళో కూచోపెట్టు కున్నాడు. తడి బుగ్గల్ని తుడిచి ముద్దుపెట్టుకున్నాడు.

సరిగ్గా అదే సమయానికి, చిత్ర నానమ్మ పెరట్లోకి వస్తూ కుడివైపుకి చూసింది. ఆ దృశ్యాన్ని చూసి నోరు తెరిచింది. తేరుకున్నాకా రెండు వాటాల మధ్య ఉన్న మొక్కల దగ్గర నుంచుంది.

"ఏం పెద్ద మనిషివయ్యా! బుద్ధిలేదా నీకు? దాన్ని అలా ఒళ్ళో కూచోపెట్టుకుని ముద్దుపెట్టుకుంటావా!" అంటూ రెండడుగులు వెనక్కి వేసిం.

"ఓ కోడలు పిల్లా.. యిట్లారా... యింట్లో మొగు డితో దెబ్బలాడడం కాదే, పిల్లలు బయట ఏం చేస్తు న్నారో కూడా చూసుకోవాలే... వచ్చి చూడు ఇక్కడేం జరుగుతోందో..." గట్టిగా అరిచింది.

రాజారావుకి ఏం అర్థం కాలేదు. చిత్ర బిత్తరపోయి నానమ్మని చూస్తోంది. ఈలోపల చిత్ర తల్లి, తండ్రి వచ్చారు. వాళ్ళని అంత దగ్గరగా చూళ్ళేదు.

"దిగు.. దిగవే..." కర్కశంగా అన్నాడు నాన్న.

చిత్ర దిగుతూంటే, ఆమె దిగడానికి సాయపడ్డాడు రాజారావు.

"ఆడపిల్లని ఒళ్ళో కూచోపెట్టుకుంటావా! సిగ్గు లేదుటయ్యా! ఇవ్వాళేనా! లేకపోతే రోజూ యింతేనా! వయసు కూడా చూడకుండా.. ఛీఛీ.. నీ వయసేమిటీ? దాని వయసేమిటీ?..."

రాజారావు ఉలిక్కిపడ్డారు. పరిస్థితి అర్థం అయింది. తన స్థితి మీద సిగ్గు, జాలి వేసాయి.

"మీరు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. చిత్ర నిండా ఎనిమిదేళ్ళు కూడా లేని చిన్న పిల్ల. ఊహించ డానికే అసహ్యంగా ఉన్న దాన్ని ఎలా అనగలుగు తున్నారు?"

"అబ్బో! నీతులు చెప్తున్నాడే... చిన్ననో పెద్దనో అది ఆడపిల్ల కాదా!"

"ఛీ! ఛీ!" యింట్లోకి వెళ్ళిపోయారు.

మర్నాడు చిత్ర, వెంకట్ రాలేదు రాజారావు దగ్గ రికి. రెండు రోజులయ్యాకా రాజారావు కూడా అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

తాత ఎక్కడికి వెళ్ళాడో రోజుకో వీధి చొప్పున వెతికేవారు. ఇద్దరూ ఎంతో కష్టపడి ఓ ఉత్తరం రాసారు. కానీ అడ్రసు ఏంవిటో తెలీలేదు. అసలు తాత పేరు కూడా తేలీదు. యింక తాతకోసం ఎలా వెతకాలో అర్థంకాక నిస్సహాయంగా ఉండిపోయారు.

ఆ తర్వాత వాళ్ళు కూడా వేరే ఊరు వెళ్ళి పోయారు. వాళ్ళ నాన్న అమ్మని వదిలేయలేదా. మల్లి తీగలా అంటిపెట్టుకుని ఉండిపోయింది అమ్మ.

చిత్రకి ఏదైనా చెప్పాల్సి వస్తే, అన్నకి చెప్పేది. తనే తాతలాగా ఫీలయిపోయి, స్పందించి ఏదో చెప్పేవాడు. ఒకరికొకరు ధైర్యం చెప్పుకునేవారు. "తాత చెప్పలేదా అలాగా..." అన్న వాక్యం లేకుండా రోజు వెళ్ళదు. తాత చెప్పిన కథలు మళ్ళా మళ్ళా చెప్పుకునే వారు.

ఇన్ని ఏళ్ళయినా ఆయన మాటలు వాళ్ళిద్దరి చెవుల్లో యింకా గింగురుమంటూనే ఉన్నాయి. ఆయన రూపం ఇంకా చెదిరిపోలేదు. చెరిగిపోలేదు. తెల్లటి

## హృదయ రాగం

హృదయం- / అనుభవానుభూతుల
సంరంభ సంబరం.
అంబరాని కెగసిపడుతున్న/సాంద్రతర సముద్ర కెరటం
ఎద వీణను మీటే మురళి ముగ్ధస్వరం
మేధస్సును తాకే భావస్నిగ్ధ చరణం.
ఆత్మ నిలయ సుక్షేత్రమై
ఏకాంత నిశ్చల పరమపద సోపానమై
జీవన రసగంగలో స్నానమాడుతుంది.
క్షణమాత్ర సుఖ స్పర్శకు విచ్చిన
మనోహర మనః పద్మ కాసారమై
కోమల జాబిలి కిరణాలను
నీలిమేఘ రసార్ద్ర చరణాలను
ఎద పాత్రలో కలబోసుకొని
పరమానంద బంధురమై భాసిస్తుంది.
తడిసిన రెప్పల మాటున/ ఒదిగిన మౌన గీత జలపాతమై
సంక్షుభిత విశీర్ణ జీవితాన్ని
సమస్యల సాగర తోరణాన్ని ధరించి
అర్ధనిమీలిత విషణ్ణ నేత్రాలతో
చిత్ర విచిత్ర జగత్తును వీక్షిస్తుంది.
వసంత విలసిత యామినిలో
కిసలయించిన పుష్పసుధా భాండమై
రూపులేని రేపటి తొలి వేకువకై
సుప్రభాత గీతం ఆలపిస్తుంది.

-సి. కామేశ్వరరావు

పొడుగు చేతుల చొక్కా తెల్ల పంచ, గుండెల్లో నిలిచి పోయిన ఆ తాత ఎదురుగా... చప్పట్లు... ఒక్కసారి వర్తమానంలోకి వచ్చారు. స్టేజి మధ్యలో ఎర్ర కుర్చీ వేసి శాలువా కప్పి సన్మానం చేస్తున్నారు. వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న మనిషి మైకు పట్టుకుని రాజారావు దగ్గరికొచ్చారు.

"రాజారావు గారు మీరు రాసిన నవలల్లో చాలా వాటిని మనవలకి అంకితం యిచ్చారు, ఈ అవార్డు పొందిన పుడమి తల్లితో సహా, ఆ మనవలకి గురించి ఒక్క రెండు ముక్కలు చెప్తారా!..." అంటూ మైకుని రాజారావు గారికిచ్చారు.

చిత్ర గుండె టకటక కొట్టుకుంటోంది. వెంకట్ కూడా ఉత్కంఠతో చూస్తున్నాడు.

మైకు చేతికి రాగానే, ఒకసారి అందర్నీ చూసి, ఓసారి తల దించుకుని తల ఎత్తి గొంతు సవరించుకున్నారు.

"తప్పకుండా చెప్తాను. నా మనవలు, నాకు తెలీని చోట నాకు అందని చోట ఉన్నారు. నా నుంచి వాళ్ళు, వాళ్ళ నుంచి నేను ఓ పుష్కరం క్రిందటే విడిపోయాం. ఓ విధంగా నేను వాళ్ళని పోగొట్టుకున్నాను. వాళ్ళ ప్రశ్నలు, సందేహాలు, ఆలోచనలు, ఊహలు అన్నీ కూడా అమాయకత్వంతో కూడినవి. వాళ్ళు నాకో కొత్త ప్రపంచాన్ని, నాకు తెలీని కోణంలోంచి, నేను మరిచిపోయిన కోణంలోంచి చూపించారు. వాళ్ళ అమాయకత్వం ఓ ఐడియాలజీని చూపించింది. మనులు ఎలా ఉంటే బావుంటుందో చెప్పడం వాళ్ల దగ్గర్నుంచే నేను నేర్చుకున్నాను. వాళ్లే నా స్ఫూర్తి. ఈ రోజున వాళ్ళు నాకు అందనంత దూరంలో ఉన్నా, వాళ్ళ కళ్ళల్లోంచి తొంగి చూసే అమాయకత్వం, నిర్మలత్వం, ఆ రూపాలు నా గుండెలో భద్రంగా ఉన్నాయి. ఆ రూపాలు మాయనవి, మురికి పట్టని బొమ్మలు, కిలుం పట్టని పవిత్ర దేవతా విగ్రహాలు..." ఆయన గొంతు వొణికింది.

"నాకేడుపొచ్చేస్తోంది... నేను చిత్రని, అని చెప్తాను. తాత దగ్గరికి... ఒక్కసారి వెళ్తాను..." అంటూ లేచింది. ఆపాడు వెంకట్.

"వొద్దు. మళ్ళా మనం ఆయనని జీవితంలో కలుసుకోలేకపోవచ్చు. అయినా మనం ఆయనని కలవద్దు. ఎవరి జ్ఞాపకాలు వాళ్ళకుంటేనే మంచిది. ఆయన మన గతంలో ఓ భాగం మాత్రమే. మనవల్ల ఆయనకి ఓసారి అపవాదు వచ్చింది. ఈ రోజున అందరి ముందు నీ పరిచయం చెప్పుకుంటే, దాని ప్రభావం, పర్యవసానం చాలా భయంకరంగా ఉంటుంది. ఈ మీడియా ముందుకి ఎన్నో ప్రశ్నలు, పెండోరా బాక్స్‌లాగా వస్తాయి. వొద్దు, మనం వెళ్లిపోదాం. గతంలో ఆయన, తను ఏ చెట్టో చెప్పలేదు. కానీ ఆయన ఓ మర్రిచెట్టు. సాహితీవనంలో కొమ్మలు విస్తరిస్తు, వేళ్ళని భూమిలోకి దింపుతూ, ఎంతో మందికి నీడనిచ్చే మహావృక్షం. ఆయన సాంగత్యంలో నేర్చుకోలేనివి, ఆయన పుస్తకాలు చదివి నేర్చుకుందాం. అదే మనం ఆయనకి యిచ్చుకునే గురుదక్షిణ..." పుస్తకం కొనడానికి వెళ్ళారు వాళ్ళిద్దరు. ■

## మేరా భారత్ మహాన్

**నా** దేశం గొప్పది / సారే జహాఁ సె అచ్ఛా!
ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు
మదర్ థెరిస్సానైనా మామూళ్ళడుగుతాయి
అమర్త్యసేనొచ్చినా ఆమ్యామ్యా అంటాయి
ఇక్కడ రక్షక భట నిలయాలు
తిరుమలేశుని బ్రాంచి ఆఫీసులు
నిలువుదోపిడి చేస్తాయి / గుండ్లు గొరిగిస్తాయి
ఇక్కడ స్టెతస్కోపులు
అవసరం లేకపోయినా ఆపరేషన్లు చేస్తాయి
సొంత షాపుల్లో కొనుగోలుకు
దిబ్బెడు మందులు రాస్తాయి
ఇక్కడ విద్యార్థి వసతి గృహాలు
వార్డెన్‌లకు సొంత గృహాలు కట్టిస్తాయి
ఇక్కడ రాజకీయ పార్టీలు
విచ్చలవిడి వ్యభిచారం చేస్తాయి
కొత్త కోటీశ్వరుల్ని పుట్టిస్తాయి
ఇక్కడ అడివన్నల డంపుల్లో
కోట్ల కొలది డబ్బులూ
కిలోలకొద్దీ బంగారాలూ
ముసుగుతన్ని ముడుక్కుంటాయి
ఇక్కడ రహదార్లు
'జనాభా నియంత్రణ' ఆపరేషన్లు చేస్తుంటాయి
ఇక్కడ రెడ్‌క్రాస్ సంస్థలు
పార్టీలకు విరాళాలిస్తుంటాయి
ఇది నా దేశం / ఏమని పొగడుదునూ?
మేరా భారత్ మహాన్

–అయినాల కనకరత్నాచారి